క్లుప్తంగా

ఏబీవీపీ శిక్షణ తరగతులు ప్రారంభం

తాడిపత్రిటౌన్: రావి వెంకటాంపల్లి సమీపంలో ఉన్న సాయి సిద్దార్థ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మౌర్య విద్యాసంస్థల అధినేత లక్కినేని ఆంజనేయులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 17 రోజులు పాటు విద్యార్థులకు దేశ భక్తి అంశాలు, ఏబీవీపీ కార్యక్రమాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామని విభాగ్ కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్య, రాజు, కమల్‌భూపాల్, కార్తీక్ , మంజ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ



సిల్వర్ మెడల్, ప్రశంసాపత్రం అందుకుంటున్న తన్మయి

గుంతకల్లు: పట్టణానికి చెందిన బాక్సింగ్ ప్లేయర్ తన్మయి బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎఫ్ఐ) పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచినట్లు కోచ్ మహేష్, ఉదయ్ తెలిపారు. ఈనెల 13 నుంచి 15 వరకు విశాఖపట్నంలో 7వ సీరిస్ పురుషుల, మహిళాల రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఇందులో అనంతపురం జిల్లా నుంచి తన్మయి రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్‌ను సాధించినట్లు వివరించారు.

వైటీ చెరువులో నెట్టికంటుడి గ్రామోత్సవం



రథంపై ఊరేగుతున్న ఆంజనేయస్వామి

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం వైటీ చెరువు గ్రామంలో స్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మ ప్రచార రథంలో కొలువదీరిన నెట్టికంటి ఆంజనేయ స్వామికి ప్రజలు అడుగడుగునా పూజలు చేపట్టారు.

'నాడు-నేడు'తో పాఠశాలల అభివృద్ధి



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుత్తి: నాడు-నేడు కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు అధ్వానంగా ఉండేవన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలే మారిపోయాయన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కాశీరావు, గురు శంకర్, గైడ్ రమేష్ పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు సన్మానం



ఉమ్రా యాత్రికులతో ఫయాజ్‌బాషా

తాడిపత్రి: ఉమ్రా యాత్రికులను వైఎస్సార్ సీపీ నేత, కౌన్సిలర్ ఫయాజ్‌బాషా గురువారం ఘనంగా సన్మానించారు. యూపీకి చెందిన ముఖ్య ప్రసంగీకుడుయ్యద్ గోహర్ రబ్బానీ ముఫ్తీ బాన్ద తాడిపత్రికి వచ్చిన సందర్భంగా ఫయాజ్ బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు ఆవరణలో ముస్లింలకు ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయనతో కలసి ఉమ్రా వెళుతున్న పలువురు ముస్లింలను శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. అనంతరం వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. వక్ఫ్‌బోర్డు సభ్యులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గార్లదిన్నె: తిమ్మంపేటకు చెందిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి(60) మూడు నెలలు క్రితం తలగాచిపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణారెడ్డి చికిత్స ఫలించకపోవడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు జమేదార్ డాగేనాయక్ పేర్కొన్నారు.

జగనన్న మరోసారి సీఎం కావాల్సిందే

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: 'దేశంలో మరెక్కడా లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమవుతున్నాయి. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ కె.నీలావతి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వైవీఆర్ సచివాలయం బయట వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సుపరిపాలన చరిత్రలో ప్రత్యేక అధ్యాయమని చెప్పారు. గుంతకల్లు నియోజకవర్గం చరిత్రలో కూడా ఎప్పుడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి ప్రగతి పట్టాలపై దూసుకెళ్లిందన్నారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిగిందని భావిస్తేనే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు. వార్డు ఇన్‌చార్జ్ మార్కెట్ వెంకటేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్, జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఎండీ.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

యాడికి: స్థానిక నం:4 గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్‌నాయుడు మాట్లాడుతూ మండల కేంద్రంలోని 4వ సచివాలయంలోని ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దాదాపు రూ.33 కోట్ల సంక్షేమ పథకాల ద్వారా అందించినదని తెలిపారు. ఈఓ ఎర్రిస్వామి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

పుట్లూరు: కుమ్మనమల గ్రామ సచివాలయంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ లక్ష్మీరంగమ్మ పాల్గొన్నారు.



సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి రూరల్ : జక్కలచెరువు గ్రామంలో గురువారం ఏపీ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయ వద్ద ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు మల్లయ్య యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, రాజన్న, ఇబ్రహీం, విశ్వనాథ్ రెడ్డి, రామరంగారెడ్డి పాల్గొన్నారు.

నార్పల: దుగుమర్రి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ బోర్డు, ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండాను రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీటీసీ శారద పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: తిమ్మాపురం గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బీపీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ వెంకటరమణప్ప, సర్పంచ్‌లు నీలమ్మ, ఎర్ర లింగమ్మ, కోఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, దంచర్ల మాజీ సర్పంచ్ అనంతయ్య, మండల కన్వీనర్ మోహన్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: కొప్పలకొండలో గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుంచి నాలుగున్నరేళ్లలో రూ.22.35 కోట్లు లబ్ధి చేకూరినట్లు ఈఓఆర్డీ వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం కొప్పలకొండలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వెంకటనారాయణ, సచివాలయ కన్వీనర్ లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, పంచాయతీ సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: చిలమకూరు గ్రామంలో గురువారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో సర్పంచు పెద్దనాగరాజు సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి సోమేశ్వర్ పాల్గొన్నారు.

గుత్తి: స్థానిక 5వ వార్డు సచివాలయంలో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నాలుగున్నరేళ్లలో సచివాలయ పరిధిలోని ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. అనంతరం సంక్షేమబోర్డును పరిశీలించారు. సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా నాయకులు గురు ప్రసాద్‌యాదవ్, మధుసూదన్ రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, సీవీ రంగారెడ్డి, మధు పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు ఫరూక్, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, వాల్మీకి శివ పాల్గొన్నారు.

వై ఏపీ నీడ్స్ జగన్



ఎద్దులపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

పామిడి: ఎద్దులపల్లిలో గ్రామ సర్పంచ్ జి వెంకటరమణమ్మ అధ్యక్షతన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈఓఆర్డీ బీవీ శశికళ, పార్టీ మండల నాయకులు, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, సచివాలయాల రూరల్ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలోని సుంకులమ్మ పాలెంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, పట్టణాధ్యక్షుడు జావీద్, వక్ఫ్‌బోర్డు సెక్రటరీ బాబా నాలుగున్నరేళ్లలో వార్డు ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు.

పెద్దవడుగూరు: చిన్నవడుగూరు సచివాలయం వద్ద గురువారం సర్పంచ్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఈఓఆర్డీ నాగేశ్వరశాస్త్రి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ మండల కన్వీనర్ శేఖర్ పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామంలో గురువారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి గ్రామ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జండాను ఆవిష్కరించారు. తర్వాత ఆయన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల హామీలు ఏ విధంగా విస్మరించి ప్రజలను మోసగించారో వివరించారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలును వివరించారు. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సలర్ మేమనాథరెడ్డి, ఎంపీపీ రామిరెడ్డి, శివారెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, రఘునాథరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: చుక్కలూరులో గురువారం వైనీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో జెడ్పీటీసీ రమణమ్మ సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అలాగే గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మేరి, వైస్ ప్రెసిడెంట్ శ్రీరంగ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: రెడ్డిపల్లి సచివాలయం-1లో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ భాస్కర్ మాట్లాడుతూ రెడ్డిపల్లి సచివాలయం-1 పరిధిలోని ప్రజలకు నాలుగున్నరేళ్లలో రూ.15.58 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, సచివాలయ కన్వీనర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: శింగనమలలో గురువారం సర్పంచ్ నాగమునెమ్మ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రామాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలోడీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు ఆశోక్, వైస్ ఎంపీపీ విజయ, కో-ఆప్షన్ మెంబర్ ఆలీ , రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, చెన్నకేశవులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాడికిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న బొంబాయి రమేష్ నాయుడు



బీకేఎస్ మండలం రెడ్డిపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

జగనన్నతోనే సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో కౌన్సిలర్ వై.సుధాకర్‌తో కలిసి ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ, అవినీతి రహితపాలన సాగిస్తున్న సీఎం జగన్‌కు ఆశీస్సులందించాలని ఆయన ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, ఎంఈ గురప్పయాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ యువనేత సిబి.మంజునాథరెడ్డి, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజినేయులు, పార్టీ మాజీ కన్వీనర్ ఎద్దుల శంకర్, కౌన్సిలర్లు చాంద్‌బాష, రవి, కోఆప్షన్‌సభ్యులు రాజశేఖర్, ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, వార్డు ముఖ్యనాయకులు కొట్టాల రామాంజినేయులు, ఉమా, తమీమ్, రామాలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు మల్లికార్జునశాస్త్రీ, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా షురూ చేయండి

షికారీ కాలనీ, గంటచర్చి ఏరియాల్లో డ్రైనేజీల నిర్మాణానికి టెండర్లు ముగిసిన నేపథ్యంలో పనులను వెంటనే షురూ చేయించాలని ఎమ్మెల్యే వైవీఆర్ కమిషనర్, ఎంఈలకు సూచించారు. ఆయా కాలనీలు తగ్గులో ఉన్న కారణంగా మురికినీటి మళ్లింపునకు లెవెల్స్ సరిపోవట్లేదని, ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తామని అధికారులు చెప్పారు.

సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కడదాం

తాడిపత్రి: జగనన్న సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కడదాం అని ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన పట్టణంలోని 36వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. వార్డు సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, పట్టణాధ్యక్షుడు జావీద్, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, నాయకులు పేరం అమర్‌నాథరెడ్డి, పేరం ప్రతాప్ రెడ్డి, దస్తగిరి, వార్డు కన్వీనర్లు అన్వర్, సాయిరాం, గౌసియా, మనోజ్‌కాశి, వెల్డర్ బాషా పాల్గొన్నారు.



36వ వార్డులో పర్యటిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

పామిడి: రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంతకల్లులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందున్న వైఎస్సార్‌సీపీ పామిడి రూరల్ కన్వీనర్ కే నారాయణ రెడ్డిని గురువారం ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

నారాయణరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

గుంతకల్లు: క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని శ్రీ శంకరనందగిరి స్వామి డీగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి పేర్కొన్నారు. గురువారం కళాశాలలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళ క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎస్కే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సౌజన్యంతో మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఇందులో 20 కళాశాల చెందిన 300 మంది క్రీడాకారులు బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ తదితర విభాగాల్లో పోటీల్లో పాల్గొంటారు. ఎస్కే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఎంపీ వెంకటేశన్, ఎస్‌కేపీ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, రిటైర్డు ప్రిన్సిపాల్ రామకృష్ణనాయుడు, హైకోర్టు న్యాయవాది సీఎం విశ్వనాథ్, క్రీడా సంచాలకులు నాగార్జున, ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్‌బాషా, ఎన్ఎస్ఎస్ పీఓ బీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


గుత్తి: పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యల్లనూరు: స్థానిక గ్రంథాలయంలో గురువారం గ్రంథాయల ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల సర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారిణి శిరీష డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటర మణయ్య, పాతురి నాగభూషణం సేవలు కొనియాడారు. ఉపాధ్యాయుడు గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: స్థానిక గ్రంథాలయంలో గురువారం గ్రంథాయల ఉద్యమకారులను స్మరించుకున్నారు. గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట



గుంతకల్లుటౌన్: స్థానిక పాతబస్టాండ్ వద్ద పోలేరమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు శాస్త్రోక్తంగా అమ్మవారి మూలవిగ్రహ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, హోమాలతో పూర్ణాహుతి తదితర పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డితో పాటు ఇతర రాజకీయ ప్రముఖులు, అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆలయ భక్తమండలి ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకుడు మేస్త్రీ దొడ్డప్ప, భక్తమండలి సభ్యులు ఓబులేసు, పెండేకల్లు వెంకటేష్, రామాంజినేయులు, మస్తానయ్య పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

గుంతకల్లు: స్థానిక ఏడీసీసీ బ్యాంకులో గురువారం సొసైటీ చైర్మన్ సుంకిరెడ్డి అధ్యక్షతన 70వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గుత్తి సబ్ డివిజన్ అధికారి వీఏ శ్రీనివాసులు, బ్యాంకు మేనేజర్ పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న సేవలను తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, సీఈఓ కుళ్లాయిపీరా, మధు, ఖాతాదారులు పాల్గొన్నారు.

రేపు ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

గుంతకల్లుటౌన్: స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9:30 గంటలకు జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెటిరో ఫార్మా, వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన పీజీ, డిగ్రీ, ఇంటర్, ఐటీఐ, టెన్త్ పాసైన విద్యార్థులు విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

యల్లనూరు: 85నిట్టూరు చెరువు కట్ట వద్ద ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.15 వేల నగదుతోపాటు ఐదు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా

తాడిపత్రిటౌన్: పెద్దపప్పూరు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జరగాల్సిన వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. కోరం లేక పోవడంతో ఎన్నికను వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహిస్తామని, ఎంపీటీసీలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిపత్రి అర్బన్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం ఉదయం శివాలయం వీధిలో అర్బన్ పోలీసులు సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లు మధుసూదన్‌రెడ్డి, షెక్షావలి, రంగయ్య అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పేదలకు ఉచితంగా రేషన్

గుంతకల్లుటౌన్: కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నుంచి పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్ తెలిపారు. గురువారం ఇల్లూరు భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్ బియ్యం పంపిణీ వాహనాలపై ప్రధాని మోదీ స్టిక్కర్‌ను వేయాలని కోరారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి కేశవ, కోశాధికారి మహేష్, నాయకులు రవీంద్ర, కరాటే రవి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ సీఎం గంగయ్య

యాడికి: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను గురువారం డీఎస్పీ సీఎం గంగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో చోరీల అరికట్టేందుకు రాత్రి పూట గస్తీ నిర్వహించాలని డీఎస్పీ పోలీసులకు సూచించారు. గ్రామాల్లో ఆత్మహత్యల నివారణకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయాభివృద్ధికి కృషి

శింగనమల: శివపురం పెద్దమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ చైర్మన్ తిరుపతయ్య పేర్కొన్నారు.జిల్లా దేవాదాయ శాఖ తనిఖీ అధికారి లక్ష్మీనారాయణ సమక్షంలో గురువారం ఆలయ చైర్మన్‌గా తిరుపతయ్య, సభ్యులుగా రామసుబ్బమ్మ, కామాక్షి, నాగలక్ష్మి, నాగేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, రామలక్ష్మమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఈఓ శోభ పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ ఓటీ నేడు ప్రారంభం

అనంతపురం కార్పొరేషన్: సర్వజనాస్పత్రిలోని లేబర్‌వార్డులో ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ శుక్రవారం ప్రారంభంకానుంది. కలెక్టర్ సాధారణ నిధులు రూ.55 లక్షలతో ఓటీ నిర్మాణం జరిగింది. పరికరాలు లేక ఆపరేషన్ థియేటర్ ప్రారంభానికి నోచుకోలేదు. హెచ్‌డీఎస్ సమావేశంలో గైనిక్ వైద్యులు సమస్యను తెలియజేయగా, ఎంపీ తలారి రంగయ్య స్పందించారు. ఎంపీ ల్యాడ్స్ కింద పరికరాల కొనుగోలుకు సహకరిస్తామని చెప్పారు. ఎంపీ లాడ్స్‌తో ఈఓటీలో మూడు టేబుల్స్, ఆటోక్లేవ్, స్టెరిలైజేషన్ బిన్స్, ఫోక్సింగ్ లైట్స్ తదితర వాటిని ఏర్పాటు చేశారు.